www.telugubooks.tk - Visit us for mor


## కల్యాణతీర్థ మహిమ

"నారద మహాముని సనత్కుమారునకుఈ నారద పురాణ గాథనువినిపించెను.అందుచేత ఇది నారద (నారదీయ ) పురాణ మని వాసి కెక్కెను"అనుచు శౌనకాది మునులకు సూతు డిట్లు చెప్పసాగెను.పూర్వమొకప్పుడుసుచరితుడను బ్రాహ్మణుడు తీర్థయాత్రలు చేయుటకైభార్యాపుత్రులనుగూడవెంటబెట్టుకొనిబయలుదేరెను. బదరి, నైమిశారణ్యము, సింహాచలముమున్నగుక్షేత్రములను, గంగా యమునా సరస్వతీ గోదావరీ కృష్ణా కావేరీ ప్రముఖనదులను సేవించి ఒకనాడు యాదవాద్రియని పిలువబడు నారాయణాద్రి యొద్ద యమునలో కల్యాణ తీర్థమున స్నానము చేయకయే తిరిగి గంగానది దగ్గరకు బోయెను. అతనికి గంగ కనబడలేదు. అక్కడి వారిని గంగ యేమైనదని యడుగగా వారు నవ్వి "గంగఎదురుగానున్నది.కనబడుటలేదా?"అనిపరిహాసము చేసిరి. అతడు చాల ఖిన్నుడై గంగనుప్రార్థించెను.ఆమెయమునతో ప్రత్యక్ష మయ్యెను. సుచరితుడు, "తల్లీ!అందరికిని కనబడుచున్ననీవునాకేలదర్శనమియ్యవు?నేనేమిపాపము చేసినాను?"అని యడిగెను. గంగాదేవి "పాపాత్ముల కది కనబడ"దనెను. అతడు "అమ్మా!నేనంత పాపాత్ముడ నెట్లైతి"నని యడుగగా గంగాదేవి "నేను గంగను. ఈమె యమున. నా ప్రియసఖి. నీవు నారాయణాద్రికి బోయినపుడు అక్కడి కల్యాణతీర్థములో మునగకుండ వచ్చితివి. అదే నీవు చేసిన పాపము. పూర్వము శ్రీహరి వరాహావతార మెత్తి, సముద్రములో మునిగి హిరణ్యాక్షుని జంపి పైకి వచ్చిన తరువాత అక్కడ నిలువగా అతని శరీరము నుండి జారిననీళ్ళతోకల్యాణతీర్థమేర్పడెను.అందుచేత,విష్ణుపాదములనుండిపుట్టిన నాకంటెను ఆ తీర్థము పవిత్రమైనది. దానిలో మునిగి రమ్ము. గంగ కనిపించు"ననెను. సుచరితుడు ఆమెకుమ్రొక్కి "అమ్మా!నీవుదయగలదానవు.నేనుతీర్థయాత్రలుచేసిఅలసిపోయియున్నాను. నాభార్యాపుత్రులుఅసలేనుడవలేకున్నారు.నీవేఆతీర్థముగానిచ్చటికిప్రవహించినన్ను అనుగ్రహింపు"మనెను. గంగ యమునవైపు చూచి నవ్వి, "సరియే, కల్యాణతీర్థమును ముమ్మారుస్మరించినాయందుస్నానముచేయు"మనెను.అప్పుడుఎదుటగంగకనబడెను. సుచరితుడును,వానిఆలుబిడ్డలునుకల్యాణతీర్థమును స్మరించిమునిగిరి.లేచుసరికిఎదుట నారాయణాద్రికనిపించెను.ఆవిప్రుడుసంతోషించిఅక్కడేనివాసమేర్పరచుకొనియుండెను. దొరికినదితినికాలముగడుపుచుండగానొకయేడుకరవువచ్చెను.తిండికికటకట యయ్యెను.

సుచరితుని భార్య సుశీల భర్తను జూచి "నీ వేమి చేసియైనను ఆలుబిడ్డలకు అన్నము పెట్టవలెనుగదా!ఇట్లుకూర్చుండిన ఏమి లాభము?ద్రవిడ రాజును యాచించినచో ఏమైన ఇచ్చును"అని పలుకగా అతడు అంగీకరించి వారితోగూడ పయనమై పోవుచుండెను. దారిలో కొందరు దొంగలు ఇతని యొద్దనున్న సొమ్మును దోచుకొనిరి. నారాయణుని విడిచి వచ్చిన పాపఫలము కనబడినది అనుచు, భార్యను పిల్లలను అత్తవారింట విడిచి తాను రాజును జూడ బోయెను.ఇచట నారాయణుడను చిన్నకొడుకు తల్లిని (సుశీలను) అన్నము పెట్టు మనగా ఆమె పెట్టెను. నివేదన చేసి తిను మనెను. అతడు నారాయణునికి నివేదన చేయుచు, "వచ్చి తిను"మని ప్రార్థించెను. బాలుని భక్తికి మెచ్చి శ్రీహరి వచ్చి యారగించెను. బాలుడు సంతోషించి తల్లిని మరల అన్నము పెట్టుమనగా "నీకు బెట్టినది పిల్లలకుబెట్టిమరలపెట్టుమన్నచోఎవరు పెట్టగలరు?భిక్షాటనము చేసి తెచ్చుకొను"మని పాత్రనిచ్చెను.అతడుభిక్షమునకుబోగాపుర స్త్రీలు పెట్టిన యన్నము రత్నము లయ్యెను. ఇంటికి వచ్చి తల్లి కియ్యగా ఆమె ఏడుసార్లు ఇట్లు కొడుకును భిక్షకు పంపి, యెనిమిదవ సారి పెద్ద పాత్ర యిచ్చెను. బాలు డెనిమిదవసారి భిక్షకుపోగా ఇదివరకు వలె రత్నములు కాక,పంచభక్ష్య పరమాన్నములు లోకమాత శ్రీదేవి ప్రేరణ వలన పురస్త్రీలు పెట్టిరి. వాని నారగించి మాతా పుత్రులు ఆనందించిరి.

సుచరితుడు రా జిచ్చిన ధనమును దారిలో మరల దొంగల వల్ల పొగొట్టుకొనెను. దెబ్బలతో ఇంటికి వచ్చిన భర్తకు సుశీల సేవ చేసి తమ కుమారుడు నారాయణుడు తెచ్చినధనమునుచూపెను.సుచరితుడు,పరమాత్ము డైనశ్రీకృష్ణునియాచింపక,ఇతరులను యాచించినందుకు చాల విచారించి మరల కల్యాణ తీర్థమునకు సకుటుంబముగా బోయి తపస్సు చేసి, మాధవుని అనుగ్రహముతో ఇంటికి వచ్చిన అతిథులను ఆదరించు చుండెను. కొందరు దొంగలు వైష్ణవ వేషములతోఇతని ధనమును కాజేయ వచ్చిరి. సుచరితుడు వారి నాదరించి శ్రీహరికి నివేదించిన అన్నము పెట్టెను. అది తిని వారు, పాపపుటాలోచనలు విడిచి సుచరితునకు శిష్యు లై ధర్మమార్గ ప్రవర్తనులైరి.

**కనకమాలిని కథ**

శ్రీరాము డరణ్యవాసము చేసినప్పుడు కల్యాణతీర్థమున మునిగి నారాయణగిరి మీద నున్న నారాయణుని సేవించెను. పట్టము గట్టుకొన్న తరువాత, ఆంజనేయుని బిలిచి నారాయణగిరిమీదనున్నవిగ్రహమునుదెమ్మ నెను.అత డక్కడ నున్న అర్చావిగ్రహమును దెచ్చిరామునికిచ్చెను.రాముడుతనతరువాత,పూజించుచుండుమని కుశుని కిచ్చెను.

www.telugubooks.tk Visit us for mor


కుశునికి హేమమాలికలతో ఒక కుమార్తె జన్మించెను. ఆమె అల్లారు ముద్దుగా పెరిగి పెద్ద దయ్యెను. కుశు డామెకు వరుని వెదకుచుండగా సీతారాములు స్వప్నములో కనిపించిరి. రాముడు "యదుభూషణుని కొడుకు యదుశేఖరు డున్నాడు;వానికి నీ కూతురి నిచ్చి పెండ్లి చేయు"మని చెప్పగా సీత "ఆడపిల్ల పుట్టింటినుండి సారెలు తీసికొనుపోవు టాచారము. ఆమె యడిగినది ఇచ్చి పంపు"మని చెప్పెను. నారదుడు పెండ్లి పెద్దగా సంబంధము నిశ్చయ మయ్యెను. కుశుడు కుమార్తెకు పెండ్లి చేసి సారె లిచ్చి పంపుటకు సిద్ధ మయ్యెను. హేమమాలిని తండ్రితో "నాన్నా!మనకుల దైవ మైన నారాయణమూర్తి విగ్రహమును నా కిచ్చినచో ఆనందముగా బయలుదేరుదును"అనగా కుశు డామెకు ఆ విగ్రహము నిచ్చెను. క్రొత్త దంపతులు మాధవుని విగ్రహముతో తమ పురముకేగి దాని నొక మందిరములో ప్రతిష్ఠించి పూజించిరి. అది క్రమముగా యాదవ కులదీపమైన వసుదేవునియొద్దకువచ్చెను. శ్రీకృష్ణుడు ఆ వంశములో బుట్టి కంసవధ చేసిన తరువాత, ఒకనాడు బలరాముడు తీర్థయాత్రలు చేయుచు నారాయణాద్రికి వచ్చెను. అక్కడ నున్న నారాయణుని విగ్రహమును జూచి పరమభక్తితో సేవించి యింటికి వచ్చి కృష్ణునితో నిట్లనెను."కృష్ణా!నాకిదివింతగానున్నది.నారాయణాద్రిమీదనున్నవిగ్రహరూపమునకును మనయింటిలోనున్నవిగ్రహరూపమునకుభేధమురవ్వంతయునాకుకనబడలేదు".కృష్ణ బలరాములావిగ్రహముతోను,వసుదేవాదులతోనునారాయణాద్రికివెళ్ళియీమూర్తినిగూడ అక్కడప్రతిష్ఠించి,సేవించియమితానందమొందిరి.అప్పటినుండి అదియాదవాద్రియనిగూడ పేరుపొందెను.అవతారపురుషులు గూడ జగత్కల్యాణమునకై కొన్ని లోకాచారములను పాటించుచుందురు.

చతుర్వేది కథ

పరమభక్తులకు అపచారము చేసినచో కలుగు ఫలము ఈ కథలో చెప్పబడుచున్నది. పూర్వముచతుర్వేదియనువిప్రుడుగలడు.అతడుచదువుకొన్నవాడు. కాని యజ్ఞయాగాది కర్మములందువిశ్వాసము లేని పరమమూర్ఖుడు. రాజ పురోహితుడు గూడ. భక్తులలోను, మునులలోను,శక్తులుండునని ఒప్పుకొనడు. అతిథులకు భోజనము పెట్టుట దండుగపని యనును.రాజిచ్చినసంపదలచేమదమెక్కి ధర్మమును ఆచరింపక గర్వముతో నుండెను. అతనికినలుగురుకొడుకులు.వారునుతండ్రిగుణములుపుణికిపుచ్చుకొన్నవారే.యజ్ఞములు, వ్రతములు,జపములు చేయుదురనిరాజుదగ్గరధనముపుచ్చుకొని,ఆడంబరముగా ప్రతిసంవత్సరమున యాగములు చేసి, ఆ ధనములో కొంత మిగుల్చుకొనెడివాడు.

www.telugubooks.tk - Visit us for more 

ఒక రోజున ధర్మమూర్తియు, విష్ణుభక్తుడు నైన హరిరాతుడను బ్రాహ్మణుడు తనకొడుకుతో వచ్చి, చతుర్వేదితో "అయ్యా, నేనును నా కొడుకును తీర్థయాత్రలు చేయుచు ఇట్లు వచ్చినాము. చాల ఆకలి గొని యున్నాము. మీ యింటిలో భోజనము పెట్టుడు"అని యడిగెను. అందుకు చతుర్వేది, అతిథికి అన్నము పెట్టుట కిష్టము లేక "ఈనాడు మా యింట ఆబ్దికము. భోజనము పెట్టుటకు వీలులేద"ని చెప్పెను. పాప మా హరిరాతుడు ఎన్నో విధముల బ్రతిమాలెను. తనచెంతనున్న హరిప్రసాదము తులసీ దళము నాతనికి ఇయ్యబోయెను. చతుర్వేది ఆగ్రహించి "నీవు ప్రయాణము చేసి వచ్చిన అపవిత్రుడవు. నీ చేతి తులసి దళము కూడ అపవిత్రమే. స్నానము చేసి నే నెట్లు ముట్టుకొందును? ఉపనయనము కాని నా కొడుకు చేతిలో బెట్టుము. నీకు అన్నము పెట్టు అవకాశము మాత్రము లేదు. ఇంక ఈ ఊరిలో ఇండ్లే లేవా?అక్కడికి పో"మ్మని గెంటి వేసెను.

ఆ బ్రాహ్మణుడు "నష్టో భవ"(త్వరలోనే నాశము నొందుము) అని శపించి కొడుకును అనునయించు చుండెను.అప్పుడు విష్ణురాతుడను నొక బ్రాహ్మణుడు వీరిని జూచి "అయ్యా!ఆతిథ్య మిచ్చెద"నని పిలుచుకొని పోయెను. ఆయనకు పండ్రెండుగురు కుమారులు. ఆయన భార్య సుముఖి ఉత్తమురాలు. అతిథులకు సకలోపచారములు చేసినది. వండి వడ్డించినది. అందరును దేవునికి నివేదన చేయబోవుచుండగా, శ్రీహరి సన్న్యాసి రూపముతో, నాలుగు వేదములను శిష్యులుగా జేసికొని వారింటికి వచ్చెను. విష్ణురాతుడు వారికి స్వాగత మిచ్చి పూజించి, వారికి తమ పంక్తిలో భోజనము పెట్టెను. విష్ణురాతుని కొడుకు చిన్నవాడు, తనకు గూడ అన్నము పెట్టుమని తల్లినడిగెను. ఆయన భార్యతో "గిన్నెలో ఏమైన ఉన్నవో వానికి గూడ పెట్టు"మనెను. ఆమె విచారముతో "గిన్నెలో ఏమియు లే"దనెను. "సరిగా చూడు"మని భర్త యనగా ఆమె మరల చూచెను. గిన్నెల నిండుగా అన్నమును ఇతర పదార్థములును సమృద్ధిగా కనబడెను. ఆమె యానందించి పిల్లలకు గూడ భోజనాలు పెట్టెను. తరువాత తానును తినెను. ఇట్లు ప్రతి దినమును గిన్నెలలో పదార్థములు సమృద్ధిగా కనబడుచుండగా విష్ణురాతుడు అతిథి సత్కారములు చేయుచు అన్నదానము చేయుచుండెను. అన్నదానమునకు సుముఖి యుపయోగించు పాత్రలు వెండివి, బంగారపువి అయ్యెను. ఆనాడు సన్న్యాసి భుజించి లేచిన చోట అక్షయమైన నిధి కనిపించెను. నారాయణభక్తులు భుజించిన చోట విష్ణువు గూడ స్వయముగా వచ్చి భుజించును. అందుచేతనే "అభ్యాగతః స్వయం విష్ణుః" (భోజన వేళకు వచ్చినవాడు స్వయముగా విష్ణుమూర్తియే) అని పెద్ద లందురు.

www.telugubooks.tk - Visit us for mor


మరి కొన్ని రోజులలోనే నిజముగా చతుర్వేది యింట తండ్రి యాబ్దికము వచ్చెను. బ్రాహ్మణులను బిలిచి, వంటకములు చేయించెను. బ్రాహ్మణ శాపమువలన, ఒక పాము వచ్చిఆపదార్థములపైవిషముక్రక్కెను. ఆ సంగతి తెలియక చతుర్వేది ఆ పదార్థములను భోక్తలకు పెట్టెను. శ్రాద్ధము ముగిసినది. భోక్తలు విషముచే మరణించిరి. గిన్నెలలో అడుగున మిగిలిన పదార్థములు తినుటచే కుటుంబములోని వారు మాత్రము బ్రతికిరి. భోక్తలబంధువులు"చతుర్వేది విషము పెట్టి చంపినా"డని రాజునకు చెప్పుకొని, వానిని శిక్షించవలసినదే యని పట్టుపట్టిరి. రాజు చతుర్వేదికి వేయి కర్రదెబ్బలు శిక్షగా విధించెను. రాజభటులు కొట్టిన దెబ్బలకు చతుర్వేది చచ్చెను. వాని కొడుకులు, రాజేమి చేయునో యని భయపడి అడవిలోనికి బారిపోయిరి. కొందరు క్రూరమృగముల బారిని బడి మృతి చెందిరి. కొందరు కొండలపై కెక్కబోయి పడి చచ్చిరి.చతుర్వేది భార్య నాలుకకోసికొనిమరణించెను.ఇద్దరుకుమార్తెలునిప్పంటించుకొనియింటిలోనేమరణించిరి. ఆ యిల్లు గూడ తగులబడి పోయెను.చతుర్వేది మరణించి యమలోకమునకు బోయెను. ఇతని దోషము వలన భార్యాపుత్రులు గూడ నరకము నొందిరి. అక్కడ వారిని యముడు కాలినయినుపస్తంభములకుగట్టించిబడితెలతోభయంకరముగాకొట్టించెను.కొంతకాలమిట్లు నరక యాతన లనుభవించి, చతుర్వేది యమునితో "నన్నింతగా బాధించుచున్నావు. నేనుచేసినదోషమేమి?ఇది అన్యాయము గదా!"అని యడుగగా యముడు "ఎట్లన్యాయ మయ్యెనోచెప్పు"మనెను.చతుర్వేది "నేను వేదములు, శాస్త్రములు చదివినాను. ఎన్నో యాగములు చేసినాను. నా కొడుకులు నాకంటె పండితులు. నా యిల్లాలు ధర్మబుద్ధి కలది.ఇంతశిక్షకుమే మెందుకు గురి యైతిమో తెలియలేదు. నీవు ధర్మమూర్తివి. దయతో మమ్ము చూడుము"అని ప్రార్థింపగా యముడు వాని దుర్వ ర్తనమునకు కోపించి "ఓరీ! దురాత్మా!నారాయణాచలమునుండివచ్చినభక్తునిపొమ్మన్నావా?లేదా?విష్ణుప్రసాదమైన తులసిదళమునుతిరస్కరించినావా?లేదా?పిల్లవానికైఅతడన్నమడుగగాఅవమానించినావా? లేదా?నీవుగెంటించగాగుమ్మముతగిలిపడిపోయినబాలునికరుణింపలేదు.అదిమరచితివా? రాజాదరణ మున్నదిగదా యని విష్ణుభక్తులను నిందించినావా?లేదా?మునుల మాటలు అప్రమాణములని పలికినావా?లేదా?విష్ణువే పరదైవత మన్నవారిని, పరిహసించినావా? లేదా?యాగములు గొప్పకోసము చేసినావు గాని పరమార్థముకోసము చేసినావా?ఇవి అన్నియుమరచినన్నేయెదురుప్రశ్నించుచున్నావా?"అనియడిగినయమునికి నమస్కరించి

"మహాత్మా!నా యీ పాప మెట్లు తీరు"నని యడుగగా, యముడు, "నీ వింక బ్రహ్మరాక్షసుడవై, మాంసము దినుచు వింధ్యారణ్యములో నుండెదవు. నీ భార్యయు రక్కసి యగును. నీ పుత్రులు, పుత్రికలు గ్రద్దల రూపములు ధరించి నీవు తిన్న మాంస శేషములనుతినుచుఉండెదరు.పూర్వజన్మస్మృతికలిగిమీపాపములకుశిక్షననుభవించుచు మహావిష్ణుభక్తుల యనుగ్రహమున విష్ణుభక్తులై ఆ రూపములు విడిచి పుణ్యలోకములకు పోవుదురు"అని పలికెను. యముడు చెప్పినట్లు వా రా రూపములు దాల్చిరి.కొంత కాలము తరువాత, నుతశ్లోకుడు, సత్యనిష్ఠుడు, వైకుంఠ ప్రియుడు అను ముగ్గురు విష్ణుభక్తులు కాశ్మీరమునుండి నారాయణాద్రికి వచ్చి విష్ణుసేవ చేసి తిరిగి పోవుచు వింధ్యారణ్యమునకు వచ్చిరి. వారు వచ్చుట తెలిసి బ్రహ్మరాక్షసుడు సకుటుంబముగా బోయి, వారికి నమస్కరించి తమ పూర్వచరిత్రము చెప్పి, రక్షింపుడని ప్రార్థింపగా వారు హరినామ ప్రభావమును చెప్పిరి. వైకుంఠప్రియుడు "మీరు నారాయణాద్రికి వెళ్ళి కల్యాణతీర్థమునస్నానమాడి,నారాయణునిపూజించినచోరాక్షసాదిరూపములు పోవు"ననెను. చతుర్వేదిసకుటుంబముగాపోయిఆపుణ్యతీర్థములోమునిగినారాయణునిసేవింపుచుండగా ఐదు నెలలు గడచెను. విష్ణుదేవునకు దయపుట్టి, జయవిజయులను బిలిచి, "మీరు వెళ్ళి చతుర్వేదిని, వాని కుటుంబమువారిని ఇతర తీర్థములలో గూడ స్నానమాడించి పవిత్రులను జేసి, రాక్షసరూపములు పోగొట్టి రం"డని ఆదేశించెను. ద్వారపాలకు లట్లే చేసి చతుర్వేదికి, అతని వారికి, పాపవిముక్తి కలిగించిరి. వారు పూర్వజన్మములో నేర్చిన విద్యలతోబ్రహ్మతేజముతోప్రకాశించిరి.పరమవిష్ణుభక్తులైతరించిరి.ఈకళ్యాణతీర్థప్రభావము విన్నను, చదివినను శ్రీహరి యనుగ్రహముతో పాటు భుక్తిముక్తులు లభించును.

నాడీజంఘుని కథ

పాషండ (నాస్తిక) మతములు లోకమున వ్యాపించినపుడు వానిని అణచివేయుటకై శ్రీహరి దత్తాత్రేయుడై జన్మించెను. అతనికి నాలుగు వేదములను షడంగములును (శిక్ష - వ్యాకరణము - ఛందస్సు - జ్యోతిషము - నిరుక్తము - కల్పముఅనుఆరు శాస్త్రములు)శిష్యులుగాఅవతరించెను.వారుపాషండమతములనుఖండించుచుకల్యాణ తీర్థమున శాండిల్యమహాముని దగ్గరకు వచ్చిరి. అప్పుడు అరణ్యములో తిరిగి వచ్చిన శిష్యులుతమగురునితో ఇట్లనిరి. "దేవా!మే మొక విచిత్రమును జూచితిమి. ఒక చెట్టుమీద ఒకపెద్ద వానరు డుండెను. ఒక మనుజుడు పులి తరుమగా భయపడి అదే చెట్టు నెక్కెను.

www.telugubooks.tk Visit us for more


వానరుని జూచి భయపడెను. వానరు డాతనికి అభయ మిచ్చెను. పండ్లు పెట్టి ఆకలి దీర్చెను. కడుపు నిండిన తరువాత వాడు నిద్రపోయెను. క్రిందనున్న పులి, వానరునితో, "వానిని క్రిందికి పడద్రోయుము, నేను భక్షించి పోయెదను"అనగా వానరుడు "ఇతడు భయపడి నన్ను శరణు జొచ్చినాడు. వీనికి రక్షణ కల్పించుట ధర్మము. ధర్మవిరుద్ధమైన పని చేయలేను"అనెను. ఆ నరుడు మేల్కొనెను. తరువాత వానరుడు నిద్రించుచుండగా పులి నరునితో ఇట్లనెను. "నేను నిన్ను చంప వచ్చితిని. కాని యిప్పుడీ వానరుని క్రిందికి పడద్రోసినచో వీనిని తిని, నా దారిని బోయెదను. నీకు హాని చేయను"నరుడా మాటలు విని వానరుని క్రిందికి త్రోసివేసెను. కాని వానరుడు క్రిందపడక కొమ్మ పట్టుకొని పైకి వచ్చి నరుని "ఈ పని తగద"ని ధర్మోపదేశము చేసెను. ఇది మాకు విచిత్రముగా నున్నది. జంతువులకు గూడ ఇంత ధర్మబుద్ధి యుండునా?"యని శిష్యు లడిగిరి. అపుడు శాండిల్యుడు శిష్యులతో, "ధర్మ మనునది ఒక జీవలక్షణము. దానికి మానవ పశుపక్షి భేదములేదు. పూర్వ మొక చెట్టుమీద నాడీజంఘు డను హంస గలదు. ఒకరోజున పరమదరిద్రుడైన యొక బ్రాహ్మణాధముడు కుటుంబపోషణము చేయలేక ధనము సంపాదింపవలెనని పోవుచు ఈ చెట్టు దగ్గరకు వచ్చెను. వానిలో ఒక్క సద్గుణముకూడ వెదకినను కనిపించదు. అట్లు వచ్చినవానిని హంస చూచి "జాతిచేత బ్రాహ్మణుడు పూజార్హుడు"అని భావించి అతిథిసత్కారములుచేసి ఎచ్చటికి, ఎందుకు పోవుచున్నావని యడుగగా, వాడు తన దీనచరిత్రమును చెప్పి, "ధనార్థినై పోవు చున్నాడ"నని చెప్పెను. "నా మిత్రుడు గంధర్వరా జొకడు ఉన్నాడు. అతని వద్దకు వెళ్ళి నేను పంపితినని చెప్పుము. నీవు కోరిన ధనములిచ్చును"అనగా అట్లే వెళ్ళెదనని ఆ రాత్రి అక్కడ నిలిచి, హంస నిద్రపోయిన తరువాత ఆకలి బాధ తీర్చుకొనుటకు దానిని జంపి భక్షించెను. వాడు నిద్రపోవుచుండగా గంధర్వభటులు, హంస రెక్కలు పడియుండుట చూచి యీ బ్రాహ్మణాధముడేనాడీజంఘునిచంపెననిగ్రహించి వానిని జంపిరి. నాడీజంఘుడు అతిథి సత్కారపుణ్యముచేస్వర్గమునకుబోయి,"నాకుఅతిథిగావచ్చినబ్రాహ్మణు డేమయ్యె"నని దేవతల నడుగగా "వాడు నరకమున మిత్రద్రోహమునకు శిక్ష ననుభవించుచున్నా"డని చెప్పిరి. అపుడు హంస, "కరుణతో వానిని రక్షించి స్వర్గమునకు తెండ"ని ప్రార్థించి, తన సుకృతములో కొంత యిచ్చి వానికి గూడ స్వర్గభోగములు కలుగజేసెను. కావున దయకును, శరణాగతరక్షణమునకును జాతిభేదము లేద"ని శాండిల్యుడు చెప్పగా విని దత్తాత్రేయాదులు అతని నభినందించిరి.

www.telugubooks.tk - Visit us for more


సుప్రియ వృత్తాంతము

భర్తలో లోపము లున్నవని అతనిసేవ మాని పుట్టింటికి బోయిన స్త్రీ కథయిది.కౌండిన్యుడను బ్రాహ్మణు డుండెను. అతనికి సుప్రియయను భార్య కలదు. ఆమె చిన్నప్పుడు తల్లిదండ్రుల యొద్ద చాల గారాబముగా బెరిగెను. అందుచే కొంచెము పెంకెతన ముండెడిది.పెండ్లివేళతండ్రియిచ్చిన ధనముతో సుఖముగా సంసారము సాగుచుండెను. కౌండిన్యునకురాజాదరముగలదు.ఒకనాడురాజమందిరమునుండివచ్చుచుపరమ సౌందర్యవతియైనఒకవేశ్యనుజూచిమెచ్చుటపడియింటికిదెచ్చుకొనిఆమెతో రమించుచు ధనమును దోచి పెట్టెను. తరువాత జూద మాడుటకు ఆరంభించి అన్నిటిని పోగొట్టుకొని, చివరికి భార్యను నగ లిమ్మని అడిగెను. ఆమె ఇతని ప్రవర్తనతో విసిగిపోయెను. ఎంత చెప్పినను అతడువ్యసనములు మానలేదు. ఆమెనగ లియ్యలేదు. అక్కడే యున్నచో, తన్ను బాధించి యైన నగలు లాకుగొనిపోవునని తలచి చెప్పకుండ పుట్టినింటికి పోయెను. ఇంక కౌండిన్యునకు పట్ట పగ్గములు లేకపోయెను. క్రమముగా ఇల్లు, పొలము అన్నియు స్వల్పమూల్యమునకే అమ్మి జూదములో బెట్టి ఓడిపోయెను. ధనసంపాదనకై కొందరువర్తకులతోగలిసిపరదేశమునకుఓడలోపోవుచుగాలివానకుఓడపగిలిఅదృష్టవశమున ఒడ్డునకు జేరెను. అక్కడికొండమీద కొన్ని ద్రాక్షతీగలు, పండ్లు కనబడగా కడుపునిండ వానినిదినిపరుండెను.వానిప్రభావముచేతఅతడుమహాబలిష్ఠుడైపరమసుందరుడయ్యెను.

ఆ ప్రాంతములో నున్న ఒక పర్వతగుహలో నొక రాక్షసుడు తన భార్యతో నుండెను. ఒకనాడు ఆహారార్థమై తిరుగుచు తలయంటుకొని, జుట్టు ముడి వేయక మేడపై నిద్రించుచున్న కాశీరాజు కుమార్తె రత్నావళి యనుదానిని జూచి మోహపరవశుడై తన గుహకుదెచ్చెను.దీనినెందుకుతెచ్చితివని భార్య యడుగగాఆహారముగా తెచ్చితి ననెను. "ఆహారమేకావలెనన్నచోఈఅర్భకురాలివలనకడుపేమినిండును?కొండమీదసాలవృక్షము క్రిందపండుకొన్నవాడుబాగుగాబలిసియున్నాడు. వానినితిన్నచో బాగుండు"ననెను. వాడు, "ఐనచో వానినే తెమ్మ"ని రక్కసిని పంపి, రాజకన్యతో "తనను పెండ్లాడు"మని చెప్పుచుండెను. అది రక్కసి విని, తనకు సవతిని దెచ్చుచున్నాడని వానిపై కోపముతో నుండెను. సాలవృక్షము క్రిందకు వచ్చి బ్రాహ్మణునిజూచెను.అతనిఅందచందములకు ముగ్ధురాలై పదియారేండ్ల పడుచుపిల్లగా మారి,"నీవెవ్వడవు?ఇక్కడికికేలవచ్చినావు? నేనొకరాక్షసిని.నా భర్త యొక రాజకుమారిని నాకు సవతిగా తెచ్చినాడు. అందుచే నేను వానిని పరిత్యజించి నిన్ను వరించుచున్నాను.

www.telugubooks.tk - Visit us for mor

నన్నుఅంగీకరించు"మనిప్రార్థించెను.బ్రాహ్మణుడు,"మనుష్యులురాక్షసులకుఆహారములు గదా!నీకును నాకును ఎట్లు సరిపడును?"అని యడుగగా ఆమె, "రాబోవు ద్వాపరములో నరుడైన భీముని హిడింబి యను రాక్షసకన్య వరించును. భీమునికంటె బలవంతుడైన ఘటోత్కచుడను కుమారుని గనును. వా డింద్రశక్తిచేతనేకాని ఇతరాయుధములచే చావడు. ఆ శక్తిని పూర్వము ఇంద్రుడు బలిచక్రవర్తిని జంపుటకు తెచ్చి ఈ సాలాగ్రమున బెట్టినాడు. బలిచక్రవర్తిమీద ఇది పని చేయలేదు. అప్పటినుండి దీనిమీదనే యున్నది. దానిని దెచ్చి నీ కిచ్చెదను. దానితో నా భర్తను జంపి నన్ను భార్యగా పరిగ్రహింపుము. అట్లు చేయనిచో వాడే నిన్ను భక్షించుచు"అని పలికెను.ఆపారుడు,"ఇప్పుడు సవతిని దెచ్చినాడనినీ భర్తను జంప బూనినావు.మరి,నాకిదివరకేఒక భార్యయున్నది. అందుచేత రేపునన్నుగూడచంపవనినమ్మకమేమున్నది?"అనియడుగగా ఆమె "నీవు మానవుడవు. రాక్షసుడవు కావు. అందరను సమముగా జూచు బుద్ధి మానవుల కుండును. నిన్నేమియు చేయను. నేను సత్యమే చెప్పుచున్నాను. ఆడిన మాట తప్పినచో, బ్రహ్మహత్యలు, భూమిచౌర్యము, కనక చౌర్యము, చేసినవా రెట్టి నరకములకు బోవుదురో నేనును అట్టి దుర్గతికి బోవుదు"నని ప్రమాణములుచేయగా బ్రాహ్మణుడు విశ్వసించి ఆశక్తిని తెచ్చి యిమ్మనెను.ఆమెతెచ్చియిచ్చెను.ఇక్కడగుహలోరాక్షసుడురాజకుమారిని,తననువరింపుమని నిర్బంధించుచుండెను.ఆమె,"నేనుకన్యను. మనకుపెండ్లికాకుండసంసారముచేయుటకు ధర్మములొప్పవు. నన్ను నీవు అపహరించి తెచ్చినావు.ఎక్కడికిపోగలను?ఇంకనాకునీవే భర్త వయ్యెడి యోగ మున్న దనుకొందును. మనము పెండ్లిచేసికొందము. దానికిఅగ్ని, నీరు, బ్రాహ్మణుడు కావలెను. ఇన్నియుదొరకనిచో ఒక్క బ్రాహ్మణు డైనను ఉండవలెను గదా!నీ భార్య యీపాటికి చంపకుండ ఉన్నచో ఆ చెట్టు క్రింది బ్రాహ్మణుని తెమ్ము.పెండ్లి తంతు పూర్తియైన తరువాత వానిని నీవు బుజించవచ్చును"అని చెప్పగా వాడు మోహపిశాచ మావహించి యున్నవాడు కావున అట్లే చేయుటకు బయలుదేరెను. వానిని జూచిరక్కసిశక్తినిప్రయోగింపుమనగా బ్రాహ్మణుడట్లే ప్రయోగించెను. దానితో రక్కసుడు చచ్చెను.అప్పుడు రాక్షసి విప్రుని తన గుహకు దీసికొనిపోయి రాజకుమార్తెను జూపి, "యిది కాశిరాజు కూతురు రత్నావళి. దీనిని తండ్రియొద్దకు చేర్చివత్త"మని,తానొక ఆడు ఏనుగై వానిని ధనములతోను రాజకన్యతోను తన వీపుమీద నెక్కించుకొని కాశికి జేరెను. కన్యను రాజున కొప్పగించుటకు వారు వీపుమీద నెక్కించుకొని కాశికి జేరెను. కన్యను రాజున కొప్పగించుటకు వారు రాజభవనమునొద్దకు బోయిరి.

అక్కడి రాజభటులను జూచి రాకుమారి "నీ కూతురు క్షేమముగా వచ్చిన"దని రాజుతో చెప్పడెను. రాజు ఆ వార్త విని పరివారముతో ఎదురు వచ్చి కూతురి నాదరించి, బ్రాహ్మణుని జూచి "అయ్యా, నా కుమార్తెను భద్రముగా దెచ్చి యిచ్చిన నీకు నమస్కారము. నీ కే మిచ్చి ఋణము తీర్చుకొందును?"అనగా అతడు తన ప్రక్క, కన్యారూపములో నున్న రాక్షసిని చూపి "అంతయు ఈమె చలువ"అని చెప్పెను. అంతలో రాజకుమారి తండ్రిని జూచి "నాన్నా!ఈ బ్రాహ్మణుడు ఉత్తముడు. ఈమె సహాయముతో న న్నెత్తుకొనిపోయిన రాక్షసుని జంపి రక్షించినాడు. ఈమె ఆ రక్కసుని భార్య. నే నీతనిని దప్ప ఇతరుని పెండ్లాడను"అని పలుకగా రాజు రాక్షసకన్యను జూచి "తల్లీ!నీ భర్త దుర్మార్గమునకు రోసి, అతనిని వధించుటలో తోడ్పడిన నీ సద్బుద్ధి మెచ్చదగినది.ఈబ్రాహ్మణునివరించినావు.అంతకంటెజన్మమునకుసార్థక్యమేమున్నది? ఈ నా కుమార్తె కూడ ఇతనినే పెండ్లాడుదు ననుచున్నది. ఈమెను నీవు సవతిగా చూడక, దాసిగా ఏలుకొనుము. వీరి వివాహమునకు సమ్మతింపుము"అని ప్రార్థింపగా రక్కసికన్నియఆపొగడ్తతలకుఉబ్బిపోయి"మీరునన్నింత మర్యాదతో పూజించుచుండగా లోకము గూడ నన్ను గౌరవించుచున్నది. ఇంతకంటె ఏమి కావలెను?నీ కుమార్తె యభిమతానుసారముగాపెండ్లిచేయ"మని ఆమోదించెను.వివాహము మహావైభవముగా జరిగెను. రాజు కూతురునకు అరణముగా అపారధనము లిచ్చెను. రక్కసి ఏనుగుగా మారి, బ్రాహ్మణుని, క్రొత్త పెండ్లికూతురును అతని పూర్వగృహము ఉన్న చోటికి దెచ్చెను. దానిని తిరిగి కొని రాజభవనమువలె అలంకరించినాడు విప్రుడు. ఇద్దరు భార్యలతో సుఖముగా నుండుచు ప్రథమభార్యను తీసికొని రండని భటులను బంపెను. సుప్రియ,ఇద్దరుసవతులువచ్చినందుకువిచారించుచుండగాతలిదండ్రులునుబంధువులును గలిసి, " ఇదివరకే పంతమునకు బోయి భర్తను విడిచి వచ్చితివి. అది దోషము. ఇప్పుడు అతడు ఆహ్వానించినను వెళ్ళకున్నచో మహాదోషము. సతికి పతి తక్క మరేమి ధనము కావలెను?వెళ్ళి"రమ్మనిబోధింపగాఆమె పతి యింటికి వచ్చెను.భర్త ఆమె నాదరించెను. కాని, సవతులను దెచ్చెనను ఒక నిరసనభావ మామె మనసులో నుండెను. అట్లే ఆమె జీవితమునుగడిపిమృతినొందెను.తరువాతిజన్మములోఒకకీటకమై,పూర్వస్మృతితో జన్మించెను.రుక్మాంగదుని భార్య సంధ్యావళి సుప్రియ చరిత్ర విని జాలిపడి, ఒక ఏకాదశినాడు ఉపవాసముండి శ్రీనాథుని పూజించిన పుణ్యము ధారపోయగా సుప్రియ కీటకరూపము విడిచి మోక్షము నొందెను.

మోహినీ రుక్మాంగదులు
ఏకాదశీవ్రత మహత్త్వమును గూర్చి వసిష్ఠుడు మాంధాతకు చెప్పిన కథ పూర్వము రుక్మాంగదుడను రాజు విదిశాపురము రాజధానిగా భూమండలమునేలుచుండెను. అతని పట్టమహిషిసంధ్యావళి.మహాపతివ్రత.ఈరాజున కింకను మూడువందల మంది భార్యలు గలరు.అతడుపరమవిష్ణుభక్తుడు.చిన్ననాటినుండియు అతడు ఏకాదశీవ్రతము చేయుచు ఉపవాసముండి, ద్వాదశినాడు తులసీదళములతో విష్ణుపూజచేసి పారణ చేసెడివాడు. ్తడురాజ్యమునకువచ్చినతరువాత,తనప్రజలు గూడ తరింపవలెననుసద్బుద్ధిగలవాడై, "ఏకాదశీవ్రతముచేయనివాడును,ఏకాదశినాడుఉపవాసముచేయనివాడునునారాజ్యములో కనిపించ రా"దని చాటించెను. ఎనిమిది సంవత్సరాల లోపువయసు పిల్లలును, అరువది యేండ్లుపైబడినవృద్ధులును,రోగులును,గర్భిణీస్త్రీలునుఉపవాసమునుండి మినహాయింపబడిరి.తక్కినవారు హరివాసరమున ఉపవాస ముండి తీరవలెనని రాజాజ్ఞ. ప్రజ లందరును రాజునందు భక్తి విశ్వాసములు గలవారు. కావున రాజాజ్ఞను అక్షరశః పాటించుచుండిరి. దేహములు చాలించిన తరువాత అందరును విష్ణులోకమునకు బోవుచుండిరి.యమలోకమునకుబోవువారేలేరు.యమునకుపనిలేకుండబోయెను. అందుకుయముడుబాధపడుచుండగానారదుడువచ్చి"ఏమిచేయుచున్నా"వనియడిగెను. యముడు,"నారదా!చేయుటకుపనియేమున్నది?నేనునుచిత్రగుప్తుడునుగోళ్ళుగిల్లు కొనుచున్నాము. రుక్మాంగదుని వలన మాకు పని లేకున్నది"అనెను.తరువాత, యముడు బ్రహ్మ దగ్గరకుపోయితనస్థితిచెప్పుకొని,"నీవొప్పగించినపనిచేయకుండ భోగములనుభవించుటకుమనసురాకున్నది.భూలోకమునందలిప్రజలు ఏకాదశీ వ్రతమాహాత్మ్యముతో వైకుంఠమునకు బోవుచున్నారు. ఆ రుక్మాంగదుడే నాకు పని లేకుండ చేయుచున్నా"డని కొంచెము ఈర్ష్యతో మాట్లాడెను. బ్రహ్మ యముని జూచి, "నీవెప్పుడునువిష్ణుభక్తులను చులకన చేసి మాట్లాడకుము. మే మందరము గూడ శ్రీపతి ఆజ్ఞచొప్పుననడచువారమే.అదియునుగాకఏకాదశీ మాహాత్మ్యము ఎట్టిదో నీ వెరుగవా?

**" శ్లో॥ ఏకో హి కృష్ణాయ కృతః ప్రణామః**
**శతాశ్వమేధావభృథేన తుల్యః**
**శతాశ్వమేధీ పున రేతి జన్మ**
**కృష్ణ ప్రణామీ న పునర్భవాయ "**

www.telugubooks.tk - Visit us for mor


"ఒక్కసారి కృష్ణునకు నమస్కరించినచో నూ రశ్వమేధయాగముల ఫలము గలుగును. అయితే, నూ రశ్వమేధయాగములు చేసినవాడు పుణ్యము క్షీణించినచో తిరిగి జన్మము లెత్తును. కృష్ణుని నమస్కరించిన వాని పుణ్యమనంతమై తిరిగి జన్మము లెత్తడు"అని పురాణవములుఘోషించుచున్నవి.ఏకాదశీవ్రతప్రభావమున వైకుంఠమునకు బోవుచున్నారన్నచో ఇంక వింత యేమున్నది?ఇట్లు ఆక్షేపించినందుకు విష్ణుదూతలు నిన్నేమియు చేయనందుకు సంతోషింపుము. భక్తుల నుపవాసములు మాన్పి పాపులను జేయుట నాకు గూడ శక్యము గాదు. పైగా విష్ణుభక్తులకు హాని పాపులను జేయుట నాకు గూడశక్యముగాదు.పైగావిష్ణుభక్తులకుహానితలపెట్టినచోఅదితిరిగి మననే దెబ్బతీయును. నీవింకనీయింటికిబొమ్ము"అనగా యముడు, "దేవా!బ్రహ్మ హత్యాది మహాపాతకములు చేసిన వారు గూడ యీ వ్రతము వలన ముక్తి నొందుచున్నారు. ఇంక శిక్షాశాస్త్రమునకు విలువ యేమున్నది?నాకు పని యేమున్నది?ఆలోచించి దీని కొక యుపాయము చెప్పు"మని ప్రార్థించెను. దేవతలు గూడ యముని వాదమును బలపరచిరి. అపుడు బ్రహ్మ తన సంకల్పముతో ఒక పుత్రికను సృష్టించెను. ఆమెను జూచి దేవతలే మతులు పోగొట్టుకొనిరి.ఆమె బ్రహ్మకు నమస్కరించి "తండ్రీ!న న్నేల సృష్టించితివి?నా పేరేమి? నేనేమి చేయవలెను?"అని అడిగెను. బ్రహ్మ, "నీ పేరు మోహిని. భూలోకములో రుక్మాంగదుడనురాజున్నాడు.అతడేకాదశీవ్రతనిష్ఠుడు.నీవాతనినిమోహింపజేసియా వ్రతమునుమానిపించవలెను.అతడు మందరపర్వతప్రాంతమునకు వేటకు వచ్చును. అప్పుడతనినిలోబరచుకొని,ఈదేవకార్యమునునెరవేర్చు"మనిచెప్పగా,ఆమెమందర పర్వతమునకుబోయిరుక్మాంగదునికొరకునిరీక్షించుచుండెను.రుక్మాంగదునకు సంధ్యావలియందుధర్మాంగదుడను పుత్రుడు కలిగెను. అతడు నిజముగా ధర్మాంగదుడే (ధర్మమేఆభరణముగాగలవాడు). శ్రీరామునివలె పితృవాక్య పరిపాలకుడు. చిన్నతనములోనే సకల విద్యాపరిపూర్ణుడై, యౌవరాజ్యమును పొందెను. తండ్రి పెండ్లి యాడిన యితర భార్యలను (సవతి తల్లులను) గూడ కన్నతల్లుల వలె గౌరవించెడివాడు. ఇట్లున్న తన కుమారుని జూచి రుక్మాంగదు డానందించి ఒకనా డతనిని బిలిచి, "నిన్ను రాజుగా అభిషేకించెదను. యోగ్యుడైన కుమారు డుండగా రాజ్యము వాని కిచ్చి నేను మృగయాది వినోదములతో విశ్రాంతిగా కాలము గడపుద మనుకొనుచున్నాను. దీనికి నీవంగీకరింపు"మని ఒడంబరచి, సంధ్యావళికి చెప్పి ధర్మాంగదునికి పట్టాభిషేకము చేసెను. కొడుకుతో ఇట్లనెను."నేను ప్రజ లందరిని కన్నబిడ్డల వలె చూచినాను.

www.telugubooks.tk - Visit us for mor


వారందరిని ఏకాదశీవ్రతములు చేయునట్లు శాసించినాను. నీవును ధర్మముగా ప్రజలను బాలించుచు ఏకాదశీవ్రతమును కొనసాగించుచుండుము"అని బోధించెను.సంధ్యావళిని బిలిచి, "నేను వేటకై అరణ్యమునకు పోయి వచ్చెద"ననగా ఆమె, "స్వామీ!మీవంటి ధర్మాత్ములకు జీవహింస పనికిరా"దని పలుకగా నతడు, "దేవీ!నాకు మృగములను చంపుటలోవ్యసనములేదు.అడవిలోనున్నమునులకుఆపదలుకలిగించుదుష్టజంతువులను జంపిక్షేమముకలిగించుటయేనాయాశయము"అనగాఆమె సంతోషముతో సాగనంపెను. ఆయనవేటకుకావలసినఏర్పాటుతోఅరణ్యమునకుబయలుదేరెను.దారిలోవామదేవుడను ముని యాశ్రమము కనిపించగా లోనికి వెళ్ళి ముని దర్శనము చేసెను. వామదేవుడు రాజును దీవించి కుశల మడిగెను. "నా యింటి కతిథిగా వచ్చినావు. నీ కోరిక యేమో చెప్పుము.తీర్చెద"ననెను.రాజు,"మహాత్మా!మీదర్శనమువలననాకన్నియుసమకూరినవి. మన సెరిగిన యిల్లా లున్నది. పితృవాక్యపరిపాలకుడై భూమండలము నేలుటకు సమర్థుడైన కొడు కున్నాడు. సర్వభోగము లున్నవి. ఇవన్నియు పూర్వజన్మసుకృతము వలన వచ్చును. గాని ఊరక వచ్చునా?"అనగా ముని, "అవును రాజా!నిజమే. నీవు పూర్వజన్మములో శూద్రుడవు. పరమ దుర్మార్గుడవు. నీ భార్యకూడ అంతే. ఒకనాడు గంగానదీతీరమున ఒక పండితుడు పురాణము చెప్పుచు, శ్రావణశుద్ధ విదియ మొదలు నాలుగు నెలలు పుణ్యమైనవి. అపుడు అశూన్యశయనవ్రతము చేసినవానికి ముక్తి గలుగునని చెప్పగా విన్నావు.నీ కర్మము పరిపక్వమై ఆ వ్రతముచేసి ఈ మహారాజు జన్మ మెత్తినావు"అనగా విని సంతోషించి మునికి మ్రొక్కి మందరపర్వతమునకు వెళ్ళెను.అక్కడమోహినిని జూచి కామమోహితుడై తన్ను పెండ్లాడుమని కోరెను. "నేను కోరినదియిత్తునన్నచోనిన్నుపెండ్లాడుదు"ననిఆమెయనగాఅంగీకరించి గాంధర్వవివాహ మాడెను. క్రొత్తభార్యతో తన నగరమునకు వచ్చెను. దారిలో నొక బల్లి రాజుతో, తాను పూర్వజన్మములో భర్తను వశముచేసి కొనుటకై మందు పెట్టి, నరక మనుభవించి బల్లిగా పుట్టితి ననియు, విజయాద్వాదశీపుణ్య మిచ్చి రక్షింపు మనగా రాజు దానికా ఫల మిచ్చి తరింపజేసెను. ధర్మాంగదుడు, సవతితల్లితో వచ్చిన తండ్రిని సగౌరవముగా ఆహ్వానించి లోనికిదీసికొనిపోయెను.తన తల్లితో "అమ్మా!క్రొత్త సవతిని జూచి అసూయ పడకు"మని బోధించి, మోహినిని తన మందిరమున కాహ్వానించి సకల మర్యాదలును చేసి, మిగిలిన సవతితల్లులకుఅపారధనములిచ్చి,"సవతిమచ్చరమువిడిచిరాజుకోరికనుమన్నింపు"డని ప్రార్థించెను. వారంగీకరించిరి.మోహినికి అపురూపమైన కానుక లిచ్చెను.చుచుండెను.

మోహినీరుక్మాంగదులుఎనిమిదేండ్లపాటుఆనందముగావిహరించిరి.ఇంత ఆనందములో గూడ రుక్మాంగదుడు ఏకాదశీవ్రతములను మరువక యథావిధిగా ఆచరించుచుండెను. రాజు వృద్ధు డగుచుండెను. కాని మోహినిపై మోజు తీరలేదు. తొమ్మిదవయేట ధర్మాంగదుడు విజయయాత్రకు వెళ్ళి విద్యాధరులను గెలిచి ఐదు మహామణులను దెచ్చెను. వానిలో ఒకటి లక్షకోటి సువర్ణము లిచ్చును, ఒకటి నవయౌవనము నిచ్చు రసాయనముగురిపించును,మరొకటిధాన్యాదిసంపత్తినిచ్చును,ఇంకొకటి ఆకాశగమనము నిచ్చును. ఇవన్నియు చింతామణులు.తరువాత నాగలోకమునకు బోయి వారిని గెలిచి అనేక రత్నములను, నాగకన్యకలను దెచ్చెను. వరుణుని మీదికి దండెత్తి అత డెదిరించగా ఏడాదిపాటు యుద్ధము చేసి ఓడించెను. అతడు ధర్మాంగదునికి తన కుమార్తెను భార్యగానిచ్చివేయిజాతిగుఱ్ఱములనుకానుకగానిచ్చెను.ధర్మాంగదుడువానినన్నింటినిదీసికొని తండ్రియొద్దకువచ్చిఅతని పాదాలముందుంచి, మణుల ప్రభావములను వర్ణించి వాని నర్పించెను. మణి ప్రభావముతో ముసలి రాజునకు తిరిగి పడుచుదనము వచ్చెను. మోహినితో భోగము లనుభవించుచుండెను.రాజు, కొడుకు మనసులోని కోరికను గ్రహించిఅతడుకానుకగాదెచ్చుకొన్నవరుణపుత్రికతోను,నాగకన్యకలతోనుమహావైభవముగా పెండ్లిచేసెను.మోహినిరాజునువ్రతభ్రష్టునిజేయుటకైచూచుచుండెను. కార్తికమాసములో శుద్ధఏకాదశివచ్చెను.రుక్మాంగదుడువ్రతమునకుకావలసినయేర్పాటులుచేసికొనుచుండెను. రాజ్యమునం దంతటను అందరును వ్రతము చేయవలెనని చాటించెను. మోహిని అలిగి పండుకొనెను. రాజు ఆమెను బ్రతిమాలుకొనగా, "నీవు ఏకాదశీవ్రతము మానినచో నేను ప్రసన్నురాల నగుదు"నని చెప్పెను. "బ్రహ్మపుత్రికవు. నీ విట్లు మాట్లాడ వచ్చునా?"యనగా, "మన పెండ్లినాడు నే నేమి కోరిన నిచ్చెద నంటివి గదా!వ్రతము మానుమని కోరుచున్నాను. నామాట చెల్లించనిచో నీ వసత్యదోషమునకు పాల్పడినట్లే"అని బెదరించెను. రాజు విచారముతో కూర్చుండెను. మోహిని గౌతమాది మహర్షులను పిలిపించి వారిచేత, "గృహస్థుడు హోమము చేయగా మిగిలిన దానిని భుజించవలెనని శాస్త్రములు చెప్పును. అదియును గాక రాజ్యపరిపాలన చేయు రాజులకు ఉపవాసము పనికిరాదు"అనిచెప్పించెను.రాజు వారి వాదములను ఖండించి "అందరను ఉపవాసము లుండుడని చెప్పి నే నెట్లు భుజించగలను?అది అట్లుండగా, ఏకాదశినాడు భోజనము చేయు మన్నవాడు సజ్జనుడును గాడు, భోజనము చేయు మన్నది శాస్త్రమును గాదు, అట్లు చెప్పినవి వేదములును గావు.

కావున నేను ఏకాదశీవ్రతమును మాన"నని ఖండితముగా పలికెను. దానితో కోపము వచ్చిన మోహినియు, ఋషులును "ఇటువంటి మూర్ఖునితో సాంగత్యము చేయుటకంటె పాప మింకొకటి లే"దనుచు వెళ్ళిపోవుటకు సిద్ధపడిరి. అపుడు ధర్మాంగదుడు వచ్చి మోహినినిఅడుగగా,"మీతండ్రినాకిచ్చిన మాట తప్పినా"డని చెప్పెను. తండ్రి నడుగగా, "ఏకాదశీవ్రతము మానుమనుచున్నది ఈమె.నేను మాన నంటిని. అది అసత్యదోషముగా చిత్రించుచున్నది"అని చెప్పెను. కొడుకు మోహినిని బ్రతిమాలెను. ఆమె వినలేదు. సంధ్యావళివచ్చి విషయము తెలిసికొని అనునయించుటకు ప్రయత్నించెను. "ఈ కోరిక తప్పయింకేదైన కోరుము. ఇచ్చెద"ననెను. "అయినచో ఏకాదశినాడు రాజు తన కొడుకు తల నరికి దాని నోటిలో బెట్టుకొని ఏడువకుండ వైకుంఠవాసుని ధ్యానించుచు ఉపవాస ముండవచ్చును. నాకభ్యంతరము లేదు"అని పలుకగా రాజు, రాణి, కొడుకు, అక్కడ నున్న పరివారము ఆమాటలు విని నిశ్చేష్టులైపోయిరి. సంధ్యావళి"ఇదేమి కోరికనీ" కనియడుగగా "రాజును వ్రతభ్రష్టుని జేయుటకు బ్రహ్మచే సృష్టింపబడిన దానను. నాకు దయాదాక్షిణ్యములుఎట్లుండును?రాజునాకిచ్చినమాటతప్పునా?"అనిపెద్దరభసచేసెను. రాజు ఆమెను పెండ్లాడినందుకు చాల విచారించెను. "ధర్మమూర్తి యైన ఒక్క కొడుకును చంపుటెట్లు?"ఏకాదశీవ్రతముమానుటెట్లు?అట్లుకాకఅసత్యదోషమునకుపాలుపడుటెట్లు? "అని ధర్మసంకటములో పడిపోయెను. ధర్మాంగదుడు తండ్రిని జూచి "ఇట్టి ఆపదలు వచ్చినపుడు రక్షించుటకు ఆ రమాపతియే ఉన్నాడు. విచారింపక నన్ను ఖండించి ఆమె కోరికతీర్పు"డనెను.సంధ్యావళి కూడ "అసత్యదోషము కన్న, కొడుకును పోగొట్టుకొనుట యైన మంచిదే. దైవముమీద భారము వేసి మోహిని కోరిక తీర్పు"డని భర్తతో అనెను. రాజుకొడుకునుజంపుటకుసిద్ధపడుచుండగామోహిని,తాను వచ్చిన పని నెరవేరనందుకు చాలవిచారించి,హరిభక్తులకుఅపకారముతలపెట్టుటమహాపాపమనుకొనెను.రాజు ధర్మాంగదునితలనఱకుటకుఖడ్గమునెత్తెను.గరుడవాహనమునెక్కివచ్చిశ్రీపతిఆతనిచేయి పట్టుకొని ఆపి, "మీ వ్రతనిష్ఠకు చాల ప్రసన్నుడ నైతిని. మీ ముప్వురిని నాలో ఐక్యము చేసికొనుచున్నా"నని పలికెను. రాజు, రాణి, ధర్మాంగదుడును శ్రీ మహావిష్ణుతేజములో లీనమైపోయిరి. రుక్మాంగదుని పురోహితుడు, నూరువత్సరములు తపము చేసి అప్పుడే వచ్చెను. మోహినిని జూచి కోపముతో "నీకు నరకలోక ప్రాప్తి కలుగుగాక"యని శపించెను. ఆమె, దేవతలను ప్రార్థింపగా వారు వర మేదైన ఇచ్చెద మనిరి.

www.telugubooks.tk - Visit us for more


పురోహితుడుదేవతలపైకోపించి"మీరుదీనిపైజాలిపడెదరేమి?ఇదిపతిపుత్రఘాతకురాలు. ఇట్టిదానిని కరుణించి యేమైన వరముల నిచ్చినచో మిమ్ముగూడ భస్మము చేసెదను. దీనికి నరకమే గతి"అనెను.మోహిని నరకమునకు బోగా అక్కడి వా రామెను దూషించి రసాతలమునకు ద్రోసివేసిరి. అక్కడ నాగులు దానిని గదలతోను, కఱ్ఱలతోను మొత్తి, వారిలోకమునుండి గెంటివేసిరి. ఆమె మరల బ్రహ్మలోకమునకు వచ్చి "మీరు చెప్పినట్లే చేసితిని గదా!మీరే నన్ను విసర్జించినచో నా గతి యేమి?మీ దేవకార్యమునకై నన్ను బలిపశువును జేసినారా?ఇదేమి న్యాయము?"అని ఆక్రోశించెను. బ్రహ్మ "అరుణో దయవేళకు దశమి యుండి, సూర్యోదయమైన తరువాత ఏకాదశి వచ్చిన రోజున, పొరపాటున ఏకాదశి యనుకొని, ఉపవాస, వ్రత, జాగరణములు చేసినవారి ఫలితమును నీ వనుభవించుచు ఆనందముగా నుండు"మని ఆమెకు చెప్పి పంపెను.

### ప్రహ్లాద చరిత్రము

ఒకప్పుడుశ్రీమన్నారాయణుడు సనకసనందనాది మునులతో తన మాయాప్రభావమును గూర్చి చెప్పుచు ఇట్లనెను. "నేను నా మాయాశక్తి చేతనే ఈ భువన (లోక) యంత్రమును త్రిప్పుచున్నాను. నా మాయకు లోబడనివారు సృష్టిలో లేనే లేరు. రాక్షసులు నాపై కత్తి గట్టినట్లు కనిపింతురు. కాని నిజముగా నన్ను ద్వేషించరు. విష్ణు భక్తులను బాధించుచున్నట్లు గోచరింతురు. నన్ను ద్వేషించుచున్నట్లు కనిపించుటకు బ్రహ్మ రుద్రులనుగురించితపములుచేసివారివలనవరములుపొందుదురు. తాము రాక్షసులమని ప్రకటించుకొనుటకై దేవతల మీద దండెత్తి, బాధింతురు. నా యవతారములను జూచి నన్నెదిరించిపోరాడినాచేతిలోమరణించిచివరకునాలోలీనమగుదురు.ఈమాయానాటకములో నా ద్వారపాలకులు జయవిజయులు ముఖ్య (పా)సూత్రములు, నేను సూత్రధారుడను.ఒక నిమిత్తము చేత జయవిజయులు శాప మొంది మూడు జన్మములలో రాక్షసులుగా జన్మింతురు. మొదట హిరణ్యకశిపు హిరణ్యాక్షులుగా పుట్టుదురు. హిరణ్యకశిపుని కుమారుడుప్రహ్లాదుడు. అతడు నా భక్తుడు. అతడు పూర్వజన్మములో ధర్మవత్సలుడను బ్రాహ్మణుడు. మహా విద్వాంసుడు. ఒకరాజునకాస్థానవిద్వాంసుడు. హరి భక్తి ప్రబోధము చేయుచుండువాడు. ఒకనాడు కర్మకాండలందు ఆసక్తుడైన ధర్మబంధుడను ముని, యజ్ఞాది కర్మములే గొప్పవనియు, తక్కినవి పరమార్థసాధనములు కావనియు ధర్మవత్సలునితో వాదించెను. వాదోప వాదములు తీవ్రముగాసాగినవి.

www.telugubooks.tk - Visit us for mor


భక్తియే పరమార్థమని ధర్మవత్సలుడు నిరూపించి జయము పొందెను. ధర్మబంధుడు ఆగ్రహముతో ధర్మవత్సలుని రాక్షసుడవుగా పుట్టుమని శపించెను. తరువాత పశ్చాత్తాప మొంది రాక్షసుడ వైనను హరిభక్తి గలిగియుందువని పలికెను. ఆ శాపమువలన బుట్టినవాడే ప్రహ్లాదుడు. త్రేతాయుగములో రావణకుంభకర్ణులు జన్మించినపుడు ఇతడు విభీషణుడై జన్మించును.ద్వాపరములోశిశుపాలదంతవక్త్రులుపుట్టినపు డితడుధర్మబోధ చేయుటకు సహదేవుడుగా పుట్టును. నేనా రాక్షసులను వరాహ, నరసింహ, రామ, కృష్ణావతారము లెత్తి సంహరించెదను".ఇవన్నియువిన్న సనకసనందనాదులు మాధవుని మాయాలీలలు అనూహ్యాములు అని పొగడుచు సెలవు తీసికొనిరి.కొంతకాల మిట్లు గడచెను.ఒకనాడుసనకాదులువైకుంఠమునకువిష్ణుదర్శనార్థమువచ్చిరి.జయవిజయులు వారినడ్డగించిరి."క్షేమము,అభయమునిచ్చెడియీవైకుంఠధామమునమీద్వారపాలకత్వము కేవలము అలంకారప్రాయము. మీ రిక్కడ నుండి ప్రయోజన మేమి?భూలోకమున రాక్షసులై జన్మింపు"డని వారిని శపించిరి. శ్రీనాథు డక్కడ ప్రత్యక్ష మై, సనకాదులతో "మీవాక్యానుసారమేవీరుభూలోకచక్రమునమూడుమారులు రాక్షసులై జన్మించెదరు" అనిచెప్పెను.అట్లేజయవిజయులుదితిగర్భమునహిరణ్యకశిపుడుగాను,హిరణ్యాక్షుడుగాను జనించిరి. వారు పైకి ఆ పరమాత్ముని తిరస్కరించినట్లు ఎన్నో అకృత్యములు చేసిరి. భూమికేఉపద్రవము తలపెట్టిన హిరణ్యాక్షుని శ్రీపతి వరాహ రూప మెత్తి సంహరించెను. తన తమ్ముని జంపినాడని, హిరణ్యకశిపుడు విష్ణువుపై ద్వేషము వహించినట్లు నటించి అతనికై వెదకి యెచ్చటను గానక విసిగి పోయెను. భూలోక మందలి యిప్పటి ఆహో బ(బి)ల నృసింహక్షేత్రము, రత్నపురియను పేరుతో హిరణ్యకశిపునికి రాజధానిగా నుండెను.దేవతలనుగెలుచుటకుసామాన్యశక్తిచాలదనిబ్రహ్మనుగురించివాడుదుష్కరమైన తపముచేసి, అతడు ప్రత్యక్షము కాగా దేవదానవ మృగపక్షి జాతుల వలనను భూచర జలచరాదులవలనను,దివారాత్రములందుగానిసంధ్యలందుగానిమరణము లేకుండునట్లు వరములిమ్మనియడిగెను. బ్రహ్మ, లోన నిష్టము లేకున్నను పై కిష్టమున్నట్లు మాటలాడి జంకుచునేవరములిచ్చెను.వరములొందిరాజధానికివచ్చినహిరణ్యకునకుఉత్తానపాదుడు తనకుమార్తెయైనలీలావతినిచ్చిపెండ్లిచేసెను.ఆమెసద్గుణశోభిత;విష్ణుభక్తి సంపన్నురాలు. హిరణ్యకశిపుడు లోన హరిభక్తి యున్నను పైకి హరివిరోధివలె ప్రవర్తించుచు రాక్షసుల నందరును మోసపుచ్చుచుండెను.ధర్మసందోహములు కలిగినపుడు శాస్త్రప్రమాణముల నంగీకరించు చుండుట చూచి పండితు లాతని ఆంతర్యమును దెలిసికొను చుండిరి.

తన సభలో శాస్త్రవాదములు చేయు పండితులను జూచి "సర్వసమ్మతమైన దర్శనము (శాస్త్రము) ఏదో నాకు తెలియ జెప్పు"డనగా వారు వాదించి వాదించి, జుట్లు జుట్లు పట్టుకొని విజృంభించుటకు సిద్ధముకాగా రాక్షసరాజు వారితో "మీరు నాకు అటువంటి శాస్త్రమును చెప్పలేరు గాని,ఎవ్వడైన వచ్చి చెప్పువరకు నా మతము చెప్పుచున్నాను. విను"డనుచు ఇట్లనెను. "నేనే సర్వలోకాధినాథుడను. సర్వమును నేనే. వేరొకటి యున్న దనుమాట వేదప్రామాణ్యము కాదు. ద్విజులమైన మనకు వేదము ప్రమాణము. నాస్తికమతవాదులకుకాకపోవచ్చును.నాకునిశ్చయముగాపరమార్థమునెవ్వడుపదేశించునో అంతవరకు లోకములందు నా యాజ్ఞ చెల్లవలసినదే"అని చెప్పి వారినందరను సత్కరించిపంపివేసెను.అతడుమహాజ్ఞానియైయుండికూడ,బాహ్యభోగములనుభవించుచు లోకమునకు దుష్టుని వలెనే కనబడుచుండెను.అతని కొక కుమారుడు గలిగెను. అతడు తన యాశయములకు దగినట్లు వర్తించువాడని తెలిసికొని హిరణ్యకు డతనికి ప్రహ్లాదుడు (మిక్కిలియానందముకలవాడు,లేకకలిగించువాడు)అను పేరు పెట్టెను.దితికశ్యపులు వచ్చియతనికిజాతకర్మాదులైనసంస్కారములుచేసిరి.ప్రహ్లాదుడుక్రొత్తగామాటాడునపుడు, అత్త - తాత యని కాక "ఓం"అని పలుకసాగెను. దాదు లేవస్తువులు పెట్టినను ముందు కృష్ణార్పణము చేసి తినెడివాడు. చిన్ననాటి యాటలలో యజ్ఞములు చేసి యీశ్వరార్పణ చేసెడివాడు. పండితులను జూచి మ్రొక్కెడివాడు. అయిదవ యేట నక్షరాభ్యాసము చేసి శుక్రపుత్రులైన చండామార్కులను బిలిచి వీనికి చదువులు చెప్పుడని హరిణ్యకశిపు డొప్పగించెను. ప్రహ్లాదుడు గురుకులమున కేగికొన్ని దినములలోనే సకల విద్యలు నేర్చి, "మీకుగురుదక్షిణయిప్పింతును"డనివారితోడ్కొనివచ్చిధనకనకాంబరములిప్పించెను. రాక్షసరాజుకుమారునిజూచి "సత్కర్మలలోఏదియోగ్యము?ఏవిద్యనుగ్రహించవలెను?" "అనగాప్రహ్లాదుడు"వేదప్రోక్తమైనది సత్కర్మము, మోక్షసాధన మైనది విద్య.'యా విద్యా సావిముక్తయే'అని సమాధాన మిచ్చెను.తండ్రి"బంధ మనగా నేమి?మోక్ష మనగా నేమి? విద్యయేది?అవిద్యయేది?"అనియడుగగాప్రహ్లాదుడు,"కోరికలతోచేయుకామ్యకర్మము బంధమగును.ఈశ్వరార్పణముగాచేయునది జన్మకారణము గాక మోక్షము గలిగించును. విష్ణువును,ఆయనతత్త్వమును బోధించునది విద్య యగును. తక్కిన శాస్త్రాదులన్నియు అవిద్య లనబడును"అని సమాధానము చెప్పగా రాక్షసరాజు గురువులను జూచి, "ఆహా! గురుపుత్రులనగా మీరేనయ్యా. మా పుత్రునికి విద్యలు నేర్పుడనగా విష్ణుతత్త్వమును నేర్పినారా?"

"అని పరిహాసముగా పలుకగా, వారు "రాజేంద్రా!మీ యాశ్రితులమై యుండి మీకు విరుద్ధమైన విద్యలు నేర్పుదుమా?నీ కొడుకున కిట్టిబుద్ధులుఎట్లు వచ్చెనోతెలిసికొనుము. మాపై నింద వేయవలదు"అనిరి. రాక్షసరాజు ప్రహ్లాదుని జూచి "గురువులు చెప్పని యీ వికృతమైన విద్యలు నీ కెట్లు వచ్చినవి?పండితులైన మీ గురువులకంటె మహాజ్ఞానివా? వేదములు చెప్పిన విషయములు సరిగా లేవని బృహస్పతి కణాద గౌతమాదులు వే రువేరు శాస్త్రములు కల్పించి చెప్పుట నీ వెరుగవా?"అని ప్రశ్నింపగా ప్రహ్లాదుడు "తండ్రీ!నా కీ పాండిత్యము ఈ గురువులవల్ల వచ్చినది కాదు. పూర్వజన్మ సంపాదితము. గౌతమాదులు వేదపరమార్థమును గ్రహింపలేక వికృతబుద్ధులై దానిని నిందించినారు. నేను నీ సమక్షముననే వారి వారి మతములను శాస్త్రములను ఖండించి నామతమునుస్థాపించెదను.లేనిచోగ్రుడ్డివారివలెప్రజలుఆమార్గములలోనేనడచుచున్నారు. నేను వారికి సరియైన దారి చూపెదను"అనగా హిరణ్యకశిపుడు గౌతమకణాదబుద్ధ కపిలాదులను సమావేశపఱచి, "నా కొడుకు మీ శాస్త్రములను తన వాదవజ్రములచే ఖండించునట.వానినిమీరందరునుశాస్త్రవాదములోఓడించినచో మీకు గొప్ప సన్మానము చేయుదు"ననెను. సభ జరిగెను. ప్రహ్లాదుడు శ్రీనాథుని ధ్యానించి ఒక ప్రక్క నిలిచెను. మహర్షు లందరును ఒక ప్రక్క నిలిచిరి. పాషండమతస్థులతో ఒక దినము, మఱొకనాడు బౌద్ధులతోను, ఇంకొకనాడు జైనులతోను, ఇట్లు ఒక్కొక్కనా డొక్కొక్కరితో వాదించెను. చార్వాకులపై, కాపిలులపై, కాణాదులపై మొత్త మందరిపై తన వాదబలముతో విజృంభించగా వారు వాదించుటకు యుక్తులు తోచక అవాక్కులైరి.హిరణ్యకశిపుడు కుమారుని వాదపటిమకు లోలోన ఆనందపడుచు, పైకి కోపము నటించగా ప్రహ్లాదుడు "తండ్రీ!వేదమునుమించిన ప్రమాణము లేదు. శ్రీమన్నారాయణుని మించిన భగవానుడు లేడు. అతనిని సేవించి ధ్రువుడు మున్నగువారు శాశ్వతస్థితిని సంపాదించిరి. లోకము లన్నియు శ్రీహరి సంకల్ప బలమున నడచుచున్నవి. మన యీ ప్రవృత్తు లన్నియు అతనిశక్తిచేతనేసాగుచున్నవి.అదిగ్రహించినడువుము.కృతఘ్నుడవుకాకుము.తండ్రియైనను గురువైనను పాము నోటిలో చేయి పెట్టుచున్నచో నివారింపవలయును గదా!అందుకే న్యాయమార్గమును చెప్పితిని. నా అపరాధమును మన్నింపు"మని తండ్రి పాదములపై వ్రాలెను.అంతట రాక్షసరాజు, "ఏమైనను మన రాక్షసపక్షమును విడిచి, శ్రీహరి పక్షమున మాటలాడుట నీకు ఉచితము కాదు. దేవతలలో విష్ణు వనెడి మాయలాడు ఉన్నాడని విని వానికై వెదకినాను. నాకు జడిసి వా డెక్కడికి పోయెనో కాని కనబడలేదు.

www.telugubooks.tk - Visit us for more 

అందుచేత నేనే సర్వాధిపతిని. నా కన్న గొప్పవాడు లేడు. సింహజాతిలో బుట్టి లేళ్ళమందలో గలిసెద నందు వేమి?"అని పలుకగా ప్రహ్లాదుడు శ్రీహరి పారమ్యమును (ఘనతను) మరల వర్ణించెను. దానితో రాక్షసరాజు మండిపడి "ఆకాశకుసుమము యొక్క సువాసనను ఆఘ్రాణించినట్లు నిర్విషయుడైన (నామరూపములు లేని) శ్రీనాథుని రక్షకుడని స్తుతించెద వేమి?సూక్ష్మదృష్టి గలిగిన మేమే అతనిని చూడలేకపోయితిమి. బాలుడవు, నీ వేమి చూచి యిట్లు మాట్లాడుచున్నావు?హరిభక్తి మాననిచో నిన్ను దండింతు"ననుచు చిందులు ద్రొక్కెను. కొంతకాల మిట్లు గడచెను. ప్రహ్లాదునకు యుక్తవయస్సువచ్చెను.వయసుతోపాటుజ్ఞానముపెరిగిపరబ్రహ్మసాక్షాత్కారముగలిగెను. ఒకనాడు, రాక్షసరాజు ప్రహ్లాదుని జూచి వెటకారముగా "నాయనా!నీకు పట్టాభిషేకము చేసెదను. నీవు రాక్షసరాజు వైనచో నేనును సర్వ రాక్షసులును ఆనందించెదము"అనగా, ప్రహ్లాదుడు "రాజ్యసంపదలు జ్ఞానికి అనవసర మనియు, విష్ణుసేవాసామ్రాజ్యమే తనకు ఆనందము కలిగించు"ననియు పలుకగా రాజు చాల కోపించి భటులతో వీనిని కత్తులతో నరకుడని యాజ్ఞాపించెను. వారు నరకబోగా కత్తులు చూర్ణము లయ్యెను. తరువాత పాములచే కరిపించెను. ఆ పాములు, కోరలు విరిగి నీరసపడెను. దిగ్గజములను బిలిచి వానిచేత క్రుమ్మించెను. తొండములు, దంతములు విరిగి అవి వెనుకకు బారిపోయెను. పెద్దపెద్ద మంటలలో త్రోపించెను. శ్రీహరి స్మరణ ప్రభావముచేత తలవెంట్రుక కూడ కాలక ప్రహ్లాదుడు మేలిమి బంగారమువలె మెరసెను. ఇది పని కాదని అతడు తినెడి పదార్థములలో కాలకూటవిషము కలిపించి పెట్టెను. హరినామామృత పానముముందు ఆ విషము బలహీన మయ్యెను. ఇవన్నియు చూచి దైత్యరాజు ఖడ్గము జళిపించి ఒక్క వ్రేటునకు వీనిని సంహరింతు ననగా పురోహితు లడ్డుపడి, మరల చెప్పి చూచెదము. లేనిచో కృత్యను ప్రయోగించెద మనిరి. వారు ప్రహ్లాదుని దీసికొనిపోయి, "నీవు చక్రవర్తి కుమారుడవు. నిన్ను ఏమి చేయుటకును మాకు చేతు లాడవు. ఇప్పటికైన హరిభజన మాను"మనిరి. ప్రహ్లాదుడు వారికి విష్ణుభక్తి ప్రభావము బోధించెను. దానికి వారు మండిపడి, అభిచార హోమములు చేసి కృత్యను బుట్టించి ప్రహ్లాదుని మీద వదలిరి. ఆ కృత్తి తన శూలముతో ప్రహ్లాదుని పొడిచెను. అది అతనిలో లీనమై పోయెను. కృత్తి ఎన్నియత్నములుచేసినను ప్రహ్లాదునియందువ్యర్థములైపోగా,ఆశక్తితనను ప్రయోగించినవారిపై బడెను. పురోహితులు దానిని జూచి భయపడి ప్రహ్లాదునే శరణు జొచ్చిరి. ప్రహ్లాదుడు విష్ణువును ధ్యానించు దానిని శాంతింపజేసెను.

www.telugubooks.tk - Visit us for mor


ఇదంతయు విన్న అసురరాజు వానిని మేడపై నుండి త్రోయించెను. వాయుదేవు డతనిని పట్టుకొని పదిలముగా నేలపై దింపెను. ఎన్ని చేసినను చావని కొడుకుపై ఆ తండ్రి కోపము పెరిగి నాగపాశములతో గట్టించి సముద్రములో పడవేయించెను. శ్రీహరి గరుడుని బంపి నాగపాశములను త్రెంచి వేసెను. సముద్రు డాతనికి రత్నరాసులు బహుమానముగా నిచ్చి పంపెను. వచ్చిన కొడుకును జూచి హిరణ్యకశిపుడు "శ్రీపతి యెక్కడ నున్నాడో చూపుము. ఈ స్తంభమున నున్నాడా?"యని స్తంభమును కత్తితో గొట్టగా అందుండి నృసింహావతారముతో శ్రీహరి వచ్చి రాక్షసుని ఒడిలో బెట్టుకొని చీల్చిచంపెను. దేవతలా నృసింహుని దగ్గరకు బోలేక ప్రహ్లాదుని బంపిరి. అతడు తండ్రియొద్దకు కొడుకు వలె వెళ్ళి అతనికి నమస్కరించి ఆశీస్సులు పొందెను. అతని యాజ్ఞ పై రాక్షస రాజ్యమునకు చక్రవర్తి యయ్యెను.

ఇది నారద పురాణము